## 1981 సంక్రాంతి కథల పోటీలో రు. 116/-లు కన్సొలేషన్ బహుమతి పొందిన కథ

“నా పరిస్థితి నీకు తెలియనిదేం కాదురా హరీ! పరువు రోడ్డుమీది కెక్కకుండా గుంభనగా కుటుంబాన్ని ఈడ్చుకొస్తున్నానేగానీ ఈ పదేళ్ళ సర్వీస్‌లోనూ ఒక్క పైసా కూడా వెనుక వెయ్యలేకపోయాను.

ఈ ఊళ్ళో డిగ్రీ కాలేజివుంది కాబట్టి నిన్ను చదివించగలిగేను బి.ఎస్‌.సి. వరకైనా; చదివించినందుకు నా పరువు నిలబెట్టి కాలేజి ఫస్ట్‌గా నెగ్గగలిగేవు-సంతోషం! ఇంకా పై చదువులు చదివించడమంటే నావల్ల కాదు. నువ్వు చదివి వృద్ధిలోకొస్తానంటే అందరికంటె హెచ్చుగా సంతోషించె వాడిని నేనే; కానీ ఏకే విధంగానూ సహాయపడలేనని చెప్పడానికే సిగ్గు వేస్తోంది....”

సారధి మాటలు విన్న హరిబాబు చిన్న బుచ్చుకున్నాడు.

ఫస్ట్ రేంక్‌లో పేసైన ఉత్సాహం చప్పున చల్లారింది.

కనుకొలకుల్లో నీళ్ళు నిలిచేయి.

మరోమాట మాట్లాడ్డానికి శక్తిలేనట్టు నిస్సత్తువగా కూలబడ్డాడు మంచం మీద.

గెడ్డం గీసుకుంటూ అద్దంలో తమ్ముడి నిరుత్సాహాన్ని పసిగట్టిన సారధి అనున యిస్తున్నట్లు చెప్పేడు:

“ఈ కొంచానికే నువ్వు నిరుత్సాహ పడడంలో అర్థంలేదు నా పరిస్థితి ఏమిటో విశమర్చి చెప్పేనేగానీ, నువ్వు ఒంటరిగా పుట్టలేదు. పెద్దన్నయ్య ఆర్థికస్థితి నీకు తెల్సినదే. మిగిలింది రామం-వాడు తలచు కున్నాడంటే నీ చదువొక సమస్యకాబోదు.

రామానికి ఉత్తరం వ్రాసి ఇస్తాను. ఈ సాయంత్రం “గోదావరి”లో బయలేరే వంటే రేపొద్దునకల్లా హైద్రాబాద్‌లో వాలతావు.”

అన్నయ్య మాటలు టానిక్‌లా పని చేసేయి హరిబాబుమీద.

కళ్ళు దీపాల్లా వెలిగేయి.

చిన్నన్నయ్య తలచుకున్నాడంటే తనను ఎంతవరకైనా చదివించగలడు. హైద్రాబాద్‌లో పెద్ద ఉజ్జోగమే వెలగ బెడ్తున్నాడు మరి.

అదీకాక, తనింతవరకూ ఏ విషయంలోనూ చిన్నన్నయ్య సహాయాన్ని కోరలేదు.

తనడిగితే చిన్నన్నయ్య కాదనలేడు.

హైదరాబాద్ చేరేసరికి ఉదయం ఏడు గంటలయింది.

స్టేషన్ బయటకి నడుస్తూనే ఆటో డ్రైవర్లు చుట్టుముట్టేశారతన్ని.

ఆటోరిక్షాలొచ్చాక మామూలు రిక్షాలకు గిరాకీ తగ్గింది. దానికితోడు అర గంటకో సిటీబస్సు.

మారుతున్న కాలంతోపాటు ప్రజా జీవనంలో మార్పు చోటు చేసుకుంది. బ్రతుకులో వేగం హెచ్చింది.

పోటీ ప్రబలమయింది.

వేగాన్ని అందుకోలేనివారూ, పోటీకి తట్టుకోలేనివారూ వెనుకబడిపోయారు. అందులో ఈ తొక్కుడు రిక్షావాళ్ళు ఉన్నారు.

హరిబాబుకి జాలివేసింది.

తనొక్కడి జాలివలనగానీ, సానుభూతి వలనగానీ వాళ్ళ బ్రతుకులు మెరుగుపడవు.

అట్టడుగు జీవితాలగురించి పట్టించుకునే ఓపిక సన్నగిల్లింది పెద్దవాళ్ళలో.

నిర్మాణాత్మకమైన మార్పు రావాలి.

ఆర్థిక అసమానతలు తొలగిపోవాలి.

పిడికెడు మెతుకులకోసం ఆత్మగౌరవాన్ని అమ్ముకునే దీనస్థితికి దిగజారకూడదు బడుగుజనం.

కానీ యిది సంభవమా?

పిల్లిమెడలో గంటకట్టే దెవరు?

నూతన వ్యవస్థకి పునాదిరాయి వేసే దెవరు?

హరిబాబు తొక్కుడురిక్షా యెక్కేడు కావాలనే.

కోఠీ చేరేసరికి మరో ముప్ఫయి నిముషాలు పట్టింది.

రిక్షావాడికి డబ్బులిచ్చి పంపేసి ఇంటి వైపు నడిచేడు. తలుపులు బిగించి ఉన్నాయి.

రెండుసార్లు కాలింగ్ బెల్ నొక్కేకా తలుపులు తెరుచుకున్నాయి బద్ధకంగా.



స్వస్థలం: టెక్కలి (శ్రీకాకుళం జిల్లా). వయస్సు: 29 సంవత్సరాలు. విద్యాభ్యాసం: హైయర్ సెకండరీ వరకూ టెక్కలిలోనూ. అటు పైన B. Sc (Hons). B. Ed. రీజనల్ కాలేజి, భువనేశ్వర్‌లోనూ.

ఉద్యోగం: 1973 నుండి 77 వరకూ సైన్సు టీచరుగా శ్రీకాకుళం జిల్లాలో పనిచేసిన తదుపరి 1977 నుంచి ఇప్పటివరకూ ఎకౌంటెంట్ జనరల్ (ఒరిస్సా) వారి రెసిడెంట్ ఆడిట్ ఆఫీస్, బిలిమెలలో ఆడిటర్‌గా ఉంటున్నాను.

కుటుంబం: ప్రస్తుతానికి ఆదర్శ కుటుంబమే. నేనూ, నా భార్య (కామేశ్వరి), ఏణ్ణర్థం అమ్మాయి (లలిత) మా కుటుంబ సభ్యులం.

సాహితీ గురువు: శ్రీయుతులు ఇచ్ఛాపురపు రామచంద్రంగారు. అభిమాన రచయితలు: తెలుగులో శ్రీ యండమూరి వీరేంద్రనాథ్, శ్రీ మల్లాది వెంకటకృష్ణమూర్తి, ఆంగ్లంలో డెస్మండ్ బేగ్లీ.

హాబీలు: తెలుగు సాహిత్యోపాసన, మానవ నైజ పరిశీలన.

రచయితగా ఇది నా మొదటి కథ. అంచేత తెలుగు పాఠకలోకానికి ప్రప్రథమంగా నన్ను పరిచయం చేస్తున్న ‘ఆంధ్రజ్యోతి’ సంపాదక వర్గానికి శతధా కృతజ్ఞతలు.

—క. చ. శాస్త్రి

వదిన అప్పుడే నిద్రలేచినట్టుంది.

హరిబాబుని చూస్తూనే ఆమె కళ్ళు పెద్దవయ్యాయి ఆశ్చర్యంతో.

"ఇదేమిటి! ఉత్తరం ప్రత్తరం లేకుండా అకస్మాత్తుగా ఊడిపడ్డావ్?" అంది పక్కకి తప్పుకుంటూ.

"ఒకసారి మిమ్మల్ని చూసి పోదామని వచ్చేను" అన్నాడు పొడిగా.


పిల్లలింకా మంచాలమీద ముసుగు తన్నేసి నిద్రపోతున్నారు.

హరిబాబు బట్టలు మార్చుకుని స్నానాల గదిలోకి నడిచేడు.

*   *   *

"అయితే బి. ఎస్‌సి. ఫస్ట్ క్లాస్‌లో పేసయ్యావన్నమాట. కంగ్రాట్యులేషన్స్. ఇకమీదట ఏం చేద్దామనుకుంటున్నావ్?

# నిచ్చెన



కన్నేపల్లి చలమయ్య శాస్త్రి

ప్రఖ్యాతి చెందిన!
ఖటావ్ మిల్లు వారి
★100% పాలియష్టర్ చీరలు
★ఫుల్‌వాయిల్, ఆఫ్‌వాయిల్ చీరలు
★షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★డ్రస్ మెటీరియల్సు, 2x2 రుబియాలాన్సు
★స్కూలు యూనిఫారంలు... వగైరాలకు
విజయ షో రూమ్
ప్రత్యేక ఖటావ్ మిల్లు వస్త్రముల షోరూమ్
J.D. హాస్పటల్ రోడ్డు,
గవర్నరుపేట......విజయవాడ-2.

పోస్టల్ కోచింగ్ ద్వారా
ఉత్తీర్ణులు కండి

1978 లో 8 వ తరగతి పాసైన వారు 1981 లో ఇంటర్‌కు అర్హులు. 1977 లో S.S.C. లేక 1978 లో ఇంటర్ పాసైన బి. ఏ/బి. కాం. (ఫైనల్) 1981 కి అర్హులు. బి. ఏ/బి. కాం. ఎం. ఏ/ఎం. కాం. (ఫైనల్)కు వట్టభ ద్రులు బి. ఇడికి అర్హులు. ప్రాస్పెక్టస్‌కై రు. 5/-లు ఎం. ఓ. చేయండి.

ఉషా ఈవెనింగ్ కాలేజి
(రిజిష్టర్డు)
1-7-378, బాకారం రోడ్, హైదరాబాద్-48,
H. O : టి. నగర్, మద్రాసు-17.

వార్తలకు, వ్యాఖ్యలకు
"ఆంధ్ర జ్యోతి"
దిన పత్రికనే చదవండి.

డా॥ పి. వి. కె. రావ్, B. A.,
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్సు స్పెషలిస్ట్



వివాహము వాయిదా వేయ నవసరంలేదు. హస్త ప్రయోగం, వరముల బల హీనత, శీఘ్ర స్ఖలనము లకు ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా చికిత్స కలదు.

రావూస్ క్లినిక్
టి. బి. రోడ్, తెనాలి, ఫోన్ : 700, 1010.

SUVARNA

అయినా నీలాటి మెరిట్ స్టూడెంట్‌కి ఉద్యోగం దొరకడం ఏమంత కష్టం కాదులే. మీ అన్నయ్య ప్రయత్నించారంటే ఇక్కడే ఏదో కంపెనిలో ఉద్యోగం దొరకవచ్చు..." అంది త్రిపుర.

హరిబాబుకేం సమాధానం చెప్పాలో తోచలేదు.

వదిన మాటల్లో అంతరార్థం అవగత మయింది.

అయినా తప్పదు.

ఆమెతోనే చెప్పుకోవాలి.

అన్నయ్యకి 'ఇండివిడ్యుయాలిటీ' లేదు.

ఆమె శాసించినట్టు నడుచుకుపోయే మరబొమ్మ.

"అది కాదొదినా! ఫస్ట్ క్లాసొచ్చింది కాబట్టి ఎమ్మెస్సీలో సీటు సులభంగానే దొరుకుతుంది. అందులోనూ నాది ఫిజిక్సు మెయిన్- పోస్టు గ్రాడ్యుయేషన్ చేస్తే ఇంకా మంచి అవకాశాలే లభిస్తాయి. అందుకే ఈ విషయం మీ ఇద్దరితోనూ కదపాలని వచ్చేను."

త్రిపుర హరిబాబుని పరీక్షగా చూసింది.

ఆమె చూపుల వదును తట్టుకోలేని హరిబాబు తల దించుకున్నాడు.

"మీ అన్నయ్య వరంగల్ వెళ్ళేరు ఆఫీస్ పనిమీద. బహుశా ఈ సాయం త్రానికి వస్తారు. నువ్వీ విషయంలో ఆయనతోనే మాట్లాడితే బాగుంటుంది." అంది ముక్తసరిగా

హరిబాబు మౌనం వహించేడు.

* * *

మధ్యాహ్నమంతా పిల్లల్తో కలిసి హైదరాబాద్ నగరాన్ని చుట్టుముట్టిన హరిబాబుకి భోజనం చేసిన వెంటనే నిద్ర కమ్ముకొచ్చింది.

మంచం మీద వాలుతూనే నిద్రపట్టే సింది.

ఏ అవరాత్రో ఆకస్మాత్తుగా తెలివి వచ్చింది.

పిల్లలు నిశ్చింతగా నిద్రపోతున్నారు.

ఏలోటూ లేనందునేమో ఒళ్ళు వచ్చుగా నెర్చిపోతూ ముద్దొస్తున్నారు.

హరిబాబుకి పెద్దన్నయ్య పిల్లలు మదిలో కదిలేరు యాదృచ్ఛికంగా.

వాళ్ళ కళ్ళలో గూడుకట్టుకున్న నైరాశ్యం.

మనసు కలుక్కుమంది.

టైమ్ చూసేడు-పన్నెండు గంట లయింది.

వదిన బెడ్‌రూమ్‌లో లైటు వెలుగు తోంది.

వెలుగుదారలు బాల్కనీలోకి యెగ బాకుతున్నాయి.

అన్నయ్య కేంప్‌నుంచి తిరిగి వచ్చే డన్న మాట.

హరిబాబులేచి నించున్నాడు.

బాత్‌రూమ్‌కి పోవాలనిపించింది.

అన్నయ్య గది ప్రక్కనుంచి వెళ్ళాలి. వరండాలో నడుస్తున్న హరిబాబు ఆ గది ముందుకి రాగానే ఠక్కున ఆగి పోయాడు. అన్నయ్య, వదినా తన గురించే మాట్లాడుకుంటున్నారు.

సంస్కారం అడ్డు చెప్తున్నా కుతూ హలం చంపుకోలేక అక్కడే నిలబడాడు.

వదిన గొంతు బిర్రగా వినవస్తోంది. "మీ ముద్దుల తమ్ముడు ఉదయాన్నే దిగ బడ్డాడు అనకాపల్లి నుంచి. బి ఎస్ సి. ఫస్ట్ క్లాస్‌లో పేసయ్యేడట. ఎమ్మెస్సీ వెలగబెడదామని ఉబలాటపడుతున్నాడు."

అన్నయ్య ఏమన్నదీ వినిపించలేదు.

వ న సమక్షంలో అన్నయ్య గొంతు పెగలదలే వుంది.

"మీరేం వెలంవెర్రి పడబోకండి. ఇవేళ కొనుక్కున్న దరిద్రం ఈ ఒక్క రోజు తోనే పోదు. వచ్చిగా వున్నా ంటే చాలు కళ్ళలో నిప్పులు పోసుకుంటారు మన పిల్లలూ పెద్దవాళ్ళవుతున్నారు. బాబుని పబ్లిక్ స్కూల్లో చేర్పించాలి. బేబీని కిండర్‌గార్డెన్‌లో వెయ్యాలి. అవతల సనత్‌నగర్లో బిల్డింగ్ పూర్తవ్వాలి. ఇవన్నీ తలపెట్టుకున్నాకా ఇంకా మరిన్ని బాధ్య తలు నెత్తిమీద వేసుకుంటే కుదరదు."

"అయినా వాడు నా తమ్ముడే—"

"ఆ పిచ్చి అభిమానమే కూడదంటాను. మన పిల్లలు రోడ్డమ్మట బిచ్చగాళ్ళలా తిరిగితే మీ కిష్టమా? రేపొద్దున వాళ్ళ మంచి చెడ్డలు చూడ్డానికి ఎవరు ముందు కొస్తారు? అవసరం తీరగానే అందరూ మొహం చాటు చేసేవాళ్ళే!"

"......... ...."

"మీ మెతకదనంచూసి మీతమ్ముడిక్కడ తిష్టవేయగలడు. ముక్కుసూటిగా మాట్లాడు తాను కాబట్టి నేనంటే మీవాళ్ళకి కోపం. వాళ్ళ కోపతాపాలు పట్టించుకునే అవసరం లేదు నాకు. మరోమారు చెప్తున్నాను. మీరేం మాట ఇవ్వద్దు మీ తమ్ముడికి..."

హరిబాబు తల సిగ్గుతో చితికిపోయింది.

వదిన వాక్ప్రవాహం ఆగలేదు.

"ఇంకా అంత అభిమానం ముంచు కొచ్చిందంటే అతనికి ఎక్కడో ఉద్యోగం వేయించండి. మనింటిలోనే పడి ఉంటాడు. అస్తమానం మీరు కేంపు లంటూ, సర్వేలంటూ ఊళ్ళమ్మట తిరుగు తుంటారు. ఇంటిపట్టునో మగది క్కు-

అవసరం ఉంది. పిల్లలకి నాలుగక్షరాలు చెప్పగలదేమో కూడా!"

"సరేన్లేవే. నువ్వింతగా చెప్తుంటే కాదనగలనా? వీలు చూసుకుని వాడికి నేనే చెప్తాను-వీలుపడదని."

అన్నయ్య గొంతు స్పష్టంగా వినిపించేసరికి హరిబాబు నవనాడులూ కృంగిపోయాయి. కాళ్ళక్రింది నేల వదిలినట్లు, తనంమలో కూరుకుపోతున్నట్లు అనిపించింది. శరీరం మంచుగడ్డలా బిగుసుకుపోయింది. దుఃఖం తరుముకొస్తోంది సాగర తరంగంలా

*

తెల్లారి హరిబాబుని నిద్ర లేపుదామని వెళ్ళిన త్రిపురకి అతను కనిపించలేదు గదిలో.

సూట్ కేస్ కూడా కానరాలేదు.

కొంపతీసి నిన్నరాత్రి తమ మాటలు గానీ విన్నాడేమో!

కోపం వచ్చింది కాబోలు

వచ్చేరానీగాక! తనన్న దాంట్లో తప్పేముంది గనుక!?

నిజం మాట్లాడితే నిష్ఠూరం.

పదిమందిలోనూ తనగురించి చెడ్డిగా చాటుతాడు- చాటుకోనీ.

ఇదేం ఈ రోజు క్రొత్తగా వచ్చిన చెడ్డరికం కాదు.

లేనిపోని లంపటాలు పీకకి తగిలించుకుని బాధపడేకన్నా చెడ్డ పడడమే మంచిది

చెప్పా పెట్టకుండా వుడాయించిన మరిదిగురించి భరతో 'కంప్లెయింట్' చెయ్యటానికి అతని గదిలోకి నడిచింది త్రిపుర.

* * *

"ఛీఛీ-వదిన అంతంత మాటలందిరా? ఆవిడన్ని అంటున్నా అన్నయ్య నోరు మూసుక్కూచున్నాడంటే ఆశ్చర్యంగా ఉంది. ఏం మనుష్యులా? ఈరోజు పెద్ద పొజిషన్‌లో ఉన్నారు కదాని కళ్ళు నెత్తికెక్కాయేమో!! మనమంతా ఒకే తానులో ముక్కలమని మర్చిపోయాడో. ఏమో, మనలా మనం హోదాలు. అధివశ్యాలు చూపుకోవడంలో అర్థమూ లేదు. ప్రయోజనమూ లేదు.

అయినా ఆ మహాతల్లినవాలి. ఇప్పుడు వాడు మన అన్న కాదురా— త్రిపురాదేవి గారి మొగుడు!!

"నువ్వేం దిగులు చెందకు, ఎలాజరగాల్సింది అలానే జరుగుతుంది." సీతాపతి అనునయింపుతో హరిబాబు మనసు కుదుటపడింది.

సీతాపతి హరిబాబుకి నాలుగో అన్న.

విజయనగరం దగ్గర్లో కలువచెరగ్రామం

ఆ గ్రామంలో ఒక బడుగు బ్రాహ్మణ కుటుంబం- సీతన్న పంతులుది.

పల్లెలో పౌరోహిత్యంతోపాటు, ఆయుర్వేదమూ, కోవెల పూజారికం చేసూ నలుగురి తలలోనూ నాలుకలా బ్రతికేవారు సీతన్న పంతులు

పంతులుగారికి ఒక కూతురు తరువాత అయిదుగురు కొడుకులు. అమ్మాయి జగదాంబ పెళ్ళికి హరిబాబు రెండేళ్ళ పిల్లడు.

అమ్మాయి పెళ్ళైన సంవత్సరం తిరక్కుండానే పంతులుగారి భార్య కాలం చేసింది. అప్పటికి సీతన్న పంతులకి వయస్సు మించిపోలేదు

తనపై విధింపబడ్డ బాధ్యతలను గుర్తుచేసుకొని ఆయన మారుపెళ్ళి తలపెట్టలేదు. పిల్లలంతా ఎదుగుతున్నారు.

తన అయిదుగురు కొడుకులు సింహద్రీలు.

అవకాశం కల్పించగలిగితే యిట్టే అల్లుకుపోతారు పైపైకి.

వాళ్ళ భవిష్యత్తు ముఖ్యం తనకి.

పెద్దకొడుకు గంగాధరం "సెకండరీ గ్రేడ్ టీచర్ ట్రెయినింగ్" పూర్తిచేసిన వెంటనే దెంకాడలో ఉద్యోగం దొరకడంతో కొంత వుపశమనం కలిగింది.

ఇంటికో ఆడదిక్కు అవసరం.

వెంటనే అణుకువగల అమ్మాయిని వెతికి పెళ్ళి చేసేరు కొడుక్కి.

కోడలు "రవణమ్మ"- సాత్వికురాలు. కష్టసుఖా లెరిగిన పిల్ల.

ఎవరికెంత గౌరవమివ్వాలో, కుటుంబాన్నెలా నెట్టుకరావాలో ఆమెకితెలుసు.

ఆమె నీడలో మిగిలిన పిల్లల భవిష్యత్తుకి లోటులేదు.

మహాలక్ష్మిలా కలకలలాడుతూ, మరుదులంటే ప్రేమాభిమానాలు చూపించే ఆ కోడలిపట్ల ఆయనకి తగని వాత్సల్యం.

ఆంధ్రుల ఆరాధ్య రచయిత్రి

యద్దనపూడి సులోచనారాణి

నూతన సంవత్సర కానుకలు

స్వప్నా నేను నిన్నెందుకు పెళ్ళి చేసుకున్నానో తెలుసా. నీవు మళ్ళీ ఈ సంఘంలోకి రావడానికి నేను మార్గం అవ్వాలని అంటాడు.

—స్వప్న హృదయ సింహాసన మధిష్ఠించిన సుధీర్.

ప్రేమసింహాసనం


ఈ ప్రపంచంలో మగవాళ్ళందరిలోకి నికృష్టుడైన మగవాడెవరో తెలుసా. తనను ప్రేమించిన అమ్మాయిని పెళ్ళి చేసుకోనివాడు. పెళ్ళి చేసుకున్న అమ్మాయిని ప్రేమించలేనివాడు —ఈ అంతఃసంఘర్షణకు అద్దం పట్టిన నవల

సీతాపతి

ప్రేమ సింహాసనం 15-00 •• సీతాపతి 12-50

ఏ పుస్తకం కావలసినా 1 రూపాయి తగ్గించి M. O. చేయండి. ఆ రూపాయికి V. P. లో పంపగలం.

నవసాహితి బుక్ హౌస్, విజయవాడ-520002



గ్యాస్ కొరకు ఇప్పుడు
ఇబ్బంది పడనక్కరలేదు

జాన్సన్

కాయిల్ స్టవ్ వాడండి
అది నిరపాయకరం

సోనోవిజన్, ఏలూరు రోడ్డు, విజయవాడ-2.

Suvarna

వెలువడినై చదవండి
మీ అభిమాన రచయిత భరత్ కుమార్ నూతన రచనలు

ప్రతీకారం రు. 15-00
(సుప్రసిద్ధ రచయిత్రి మేరీ కరేలీ నవల వెంజెట్టాకు తెలుగు అనువాదం)

డాక్టర్ నందిత రు. 12-50

ప్రతులకు :
దేశీ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, గవర్నరుపేట, విజయవాడ-520002.
దేశీ బుక్ హౌస్, నారాయణగూడ, హైదరాబాద్-500 029.

శ్రీ అరవింద స్టీల్స్
గీతామందిరం వీధి, విజయవాడ-1
PHONE : 62252 P.P.

శ్రీ విజయలక్ష్మి హార్డ్‌వేర్ సిండికేట్
గీతామందిరం వీధి, విజయవాడ-1.

SAVITA Bachi

అగ్రికల్చర్ ట్రయినింగు (Regd by Government)

S.S.C., Inter చదివిన విద్యార్థినీ విద్యార్థులకు అగ్రికల్చర్ కోర్సులో శిక్షణ యిచ్చి ఈ క్రింది ప్రభుత్వోద్యోగములలో నియమించబడుటకు అర్హులు. ఉద్యోగములు : 1) Field Man 2) Field Asst 3) Field Mastry 4) Sub Asst 5) Craft Teacher. జీతం : రు. 280/- నుండి రు. 650/-లు వరకు. అర్హతలు : 7th Pass to Degree హాస్టలు, భోజన వసతి కలదు Postal ద్వారా కూడా శిక్షణ కలదు. పై ప్రభుత్వోద్యోగములు చేయుటకు శిక్షణ పొందువారు పూర్తి వివరములు, దరఖాస్తు ఫారముకొరకు దిగువ అడ్రసుకు 10 రోజులలోపల రు. 4/- M.O. చేసి పొందవచ్చును.

PRINCIPAL,
S. N. A. T. Training Institute, Guntur-522 006 A.P.


రెండోవాడు రామం. మూడోవాడు సారథి హైస్కూలు చదువులు పూర్తిచేసి విజయనగరం "మహారాజా కళాశాల"లో చేరేరు.

ఇద్దరికీ సత్రవు భోజనం దొరికింది భగవంతుని కృపవలన.

నాలుగోవాడు సీతాపతి హైస్కూలోను. ఆఖరువాడు హరిబాబు ఎలిమెంటరీ స్కూల్లోనూ చదువుకుంటున్నారు.

సీతన్నపంతులు వృద్ధులయ్యేరు

కొడుకు వారిస్తున్నా వినక పౌరోహిత్యం చేసేవారు వేణ్ణీళ్ళకు చన్నీరు తోడవ్వాలని.

గంగాధరం ఎప్పటికప్పుడే తండ్రిని వారించేవాడు.

పౌరోహిత్యం పేరుతో పల్లెపట్లలో తిరిగే పంతులుగారికి దేవుడినుంచి పిలుపొచ్చింది.

ఒక మునిమాపు వేళ-

డెంకాడ తిరిగివస్తున్న ఆయన్ని ఎలుగ్గొడ్డు కొట్టింది.

వారం రోజులు తిరక్కుండానే ఆయన ఈ లోకం విడిచిపెట్టేరు.

తండ్రి మరణంతో గంగాధరం పరిస్థితి అస్తవ్యస్తమయింది.

తన కుడిభుజం నరుక్కుపోయినట్లనిపించింది. ఆర్థిక బాధ పెరిగింది.

తమ్ముళ్ళ ప్రగతినిచూసి మురిసిపోయే అదృష్టం లేకపోయింది తండ్రికి.

గంగాధరం ఒకవంక అప్పులో మునిగి తేలుతున్నా, రెక్కలు ముక్కలు చేసికొని తమ్ముళ్ళని చదివించేడు.

యంత్రంలా పనిచేస్తూ మనిషి సగానికి సగమయ్యేడు.

రామం, సారధి యిద్దరూ ప్రయోజకులయ్యేరు.

రామం సైన్సు గ్రూపుతీసికుని చదవడంవలన జియాలాజికల్ సర్వేలో వెంటనే వుద్యోగం దొరికింది.

సారధికి తాలూకాఫీసులో వుద్యోగమయింది.

కాలక్రమేణా వారిద్దరి పెళ్ళిళ్ళు జరగడంతో కొంతవరకూ బాధ్యతలనుంచి విముక్తి లభించినట్లయిందిగంగాధరానికి.

సీతాపతి కాలేజీలో చదువుతున్న రోజుల్లో ఒక ధనవంతులమ్మాయికి ప్రేమలేఖ వ్రాసేడని డిబార్ చేసేరు.

ఇంటికి మొహం చూపడానికి సిగ్గుపడిన సీతాపతి ఎటో పారిపోయాడు.

రెండు సంవత్సరాల తర్వాత గంగాధరం ఉత్తరం అందుకున్నాడు సీతాపతి నుంచి. ఆనపర్తిలో ఒక వ్యాపారస్తుడు తనను చేరదీసేడని, వాళ్ళమ్మాయిని తమ

పెళ్ళి చేసుకున్నందుకు క్షమించమని.

గంగాధరం తమ్ముడ్ని మనసారా దీవించేడు.

దాదాపు సీతాపతి ఇలరికమున్నట్టే.

హరిబాబు కాలేజి చదువు కెదిగేసరికి గంగాధరం పరిస్థితి పూరిగా క్షీణించింది. తమ్ముళ్ళ చదువుల కోసం తలకు మించి నన్ని అప్పులు చేయాల్సిరావడంతో ఆ అప్పులు తీర్చడానికే జీతంలో సగం హరించుకుపోతోంది.

మిగిలిన సగంలో తనూ, పిల్లలూ, తమ్ముడూ!!

గంగాధరం పరిస్థితి తెల్సి సారథి, హరిబాబుని తీసుకుపోయాడు తనతో.

హరిబాబు అనకాపల్లిలో డిగ్రీ పూర్తి చేసేడు విజయవంతంగా. పోస్టు గ్రాడ్యుయేషను చేసే తన భవిష్యత్తు ఉజ్వలంగా వెలుగుతుందని నమ్మిక. ఎలాగైనా చదువు పూర్తి చేయాలన్న పట్టుదల హరిబాబుది.

"మా ఆఖరి తమ్ముడు హరిబాబు...." మామగారికి పరిచయం చేసేడు సీతాపతి.

హరిబాబు నమస్కరించేడు.

"ఏం చేస్తున్నాడట?"

"బి. ఎస్ సి. మొన్ననే పాసయ్యేడు కాలేజీ ఫస్టుగా. ఎమ్మెస్సీ చదవాలనుకుంటున్నాడు"

క్రీగంట చూసేడాయన హరిబాబుని.

మెదడులో తళుక్కున మెరిసిందో ఊహ.

రెండో అమ్మాయి విమల, మనసులో మెదిలింది క్షణకాలం.

విమల పెళ్ళి తనకో సమస్యగా మారకుండా ఉండాలంటే ఈ కుర్రాడిని చేరదీస్తే బాగుంటుంది. చూడ్డానికి నెమ్మదస్థుడిలా ఉన్నాడు.

ఈ ఒక్క అవకాశమూ వినియోగించుకోకుంటే విమలకి పెళ్ళికావడం కష్టం. తనకున్నది ఇద్దరూ ఆడపిల్లలే.

రెండు తరాలకు సరిపడే ఆస్తి ఆర్జించగలిగేడు.

తన ఆస్తికైనా ఈ కుర్రాడు లొంగితే బాగుండును.

విమల!!

ఏ పాపం చేసుకుని పుట్టిందో-విపరీతమైన అనాకారి. దానికి తగ్గట్టు మూగతనం. భగవంతుడు నిర్దయుడే ననిపిస్తుంది విమలని తలచుకుంటుంటే.

హరిబాబుని మరోసారి తేరిపార చూసి నెమ్మదిగా షేడ మెలెక్కేడాయన.

* * *

బస్సు ఊరి పొలిమేరలు దాటుతుంటే తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు హరిబాబు.

నిన్నరాత్రి అన్నయ్య నోట ఆ సంగతి విన్నదగ్గర్నుంచి గుండెలో కంపరం ప్రారంభమయింది. స్వప్రయోజనం కోసం మనిషి ఎంత నీచానికైనా ఒడిగడ్తాడు.


ఈ రెండురోజుల ఆదరణ వెనుక ఎంత భయంకరమైన కుట్ర పన్నేరు!!

తండ్రిగా అనాకారి అమ్మాయి వివాహం గూర్చిన చింత-ఆ చింత నుంచి విముక్తి పొందే మార్గమూ ఆయన వెతు



తృప్తి తృప్తికి తగ్గ ఆనందం
అంబీస్ ఊరగాయలతో


రుచి చూడండి

ఇడ్లీ దోసెలతో




పూరీ చపాతీలతో





బ్రెడ్‌సాండ్ విచ్‌తో



మీ ఇష్టమైనదాంతో

16కు పైబడ్డ ఎన్నెన్నో రుచికరమైన రకాలు



అంబీస్ రుచికరమైన
ఊరగాయలు
అమ్మ అనుభవంతో

Ambis

3869
FPO

తయారుచేయువారు:
అంబీస్ పికిల్స్ & కాండిమెంట్స్ ఆఫ్ ఇండియా

ఎగుమతిదారులు:
వెస్టర్న్ ఎక్స్‌పోర్ట్సు (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
19, నీలకంఠ మెహతా స్ట్రీటు
టి. నగరు, మద్రాసు-17. ఫోను: 44735

APRC

క్కున్నారంటే తప్పులేదు.

కాని అన్న! రక్తం పంచుకు పుట్టిన అన్న!

వాడుకూడా వాళ్ళతో చేతులు కలిపి తన మెడ చుట్టూ ఉరిత్రాడు బిగించబోయాడం జేనే ఆశ్చర్యంగా వుంది.

గుండె స్పందించడం మర్చిపోయింది ఆ క్షణం.

తన నిస్సహాయతమీద జాలిపడం ఆడుకోవాలని వాళ్ళంతా ఎగబడ్తుంటే ఆ క్షణంలో చచ్చిపోతేనే బాగుండు ననిపించింది.

* * *

"ఇంత చిన్న వయసులోనే బ్రతుకుమీద వైరాగ్యం కలిగిందేం నీకు?"

"వయసుకి మించిన అనుభవాలని తరచి చూసేను. బ్రతుకులో మమకారం లేదు. బ్రతికి యెవర్నీ వుద్ధరించేదీలేదు."

"చచ్చి ఏం సాధిస్తావ్?"

"బ్రతుకుతూ చచ్చేకన్నా చావే శాశ్వతమైన పరిష్కారమనిపించింది నాకు. నా ఆశలు పేకమేడలా కూలిపోయేకా యింక బ్రతికి ప్రయోజనంలేదని నిర్ణయించుకున్నాను."

"పిచ్చివాడిలా మాట్లాడకు. నీ బ్రతుకు నీ కోసం కాక వేరెవరికైనా వుపయోగపడుందేమో ఆలోచించు. పరమాత్ముని సృష్టిలో ఏ ఒక్క జీవి పుట్టుకా అర్ధరహితమైనది కాదు."

## అలిగి....

అతగానికి
పెళ్ళామే ప్రపంచం
అందుకే
ప్రపంచంమీద అలిగి
పెళ్ళాంమీద అరుస్తాడు.

—కుమారి జి. శారద

"శుష్క వేదాంతం...."

"పోనీ అలానే అనుకో! కానీ మరో అవకాశం కల్పించుకుని చూడు. అప్పటికీ తృప్తి కలకగకపోతే నీవు కోరుకున్నట్టు చచ్చిపోయే ఇచ్ఛ నీ చేతిలోనే వుంది."

హరిబాబుకి తక్కున తెలివి వచ్చింది బస్సు బ్రేక్ పడడంతో.

తనలో చెలరేగే అంతరంగ మథనం. ఇగ్–ఇగోల మధ్య వివాదం గుర్తుకొచ్చి సన్నగా నవ్వుకున్నాడు.

* * *

డెంకాడ చేరేసరికి మధ్యాహ్నం పన్నెండు గంటలయింది.

హరిబాబుని చూస్తూనే రవణమ్మ కళ్ళు వెలిగేయి దీపాల్లా.

"ఉత్తరం అందిందా హరీ?" ఆత్రంగా ప్రశ్నించింది.

"ఏ ఉత్తరం వదినా?"

క్షణకాలం అతనికేసి వింతగా చూసి సన్నగా ఏడవసాగిందామె.

"ఏమయింది వదినా? ఎందుకు ఏడుస్తున్నావు?"

ఇంతవరకూ దిగమ్రింగుకున్న దుఃఖం ఒక్కసారిగా బ్రద్ధలయింది.

వెక్కి వెక్కి ఏడుస్తూ, ఏడుపు మధ్య వణుకుతూ చెప్తోంది.

"నాలుగు రోజుల క్రితం మీ పెద్దన్నయ్యకి విపరీతమైన జ్వరం తోపాటు తలనొప్పి వచ్చింది. నిన్నె విజయనగరం ఆస్పత్రిలో చేరిస్తే అక్కడి డాకర్లు పరీక్షించి చెప్పేరు, ఆయనకి బ్రెయిన్ ట్యూమరట...."

హరిబాబు ఉలిక్కిపడ్డాడు.

కళ్ళముందు చీకటి తెరలు.

ప్రపంచం బొంగరంలా తిరుగుతోంది.

వదిన చెబుతోంది. "ఆయన మాట పడిపోయింది. ఎంతకాలం బ్రతగ్గలరో నిర్ధారణగా చెప్పడం కష్టమనీ డాక్టర్లు చప్పేరు. నిన్ననే అందరికీ ఉత్తరాలు వదేశాను." అంది దుఃఖం దిగమ్రింగుకుంటూ.

హరిబాబు మెదడు బద్ధలవుతోంది.

శరీరంలో శక్తినంతా ఎవరో గేలమేసి లాగేసినట్టయింది.

"పిల్లల్ని మా వాళ్ళొచ్చి తీసుకుపోయారు. ఇక్కడ మంచి చెడ్డలన్నీ సరిచూసుకుని నేను విజయనగరం బయల్దేరుతున్నానిప్పుడు ...."

చుట్టుపక్కలవారు రవణమ్మకి ధైర్యం చెబుతూనే బస్సెక్కించేరు.

బస్సెక్కిస్తూ ఒకాయన ఆమె చేతిలో ఒక కవరు వుంచేడు

"ఇది స్కూల్లో వసూలైన చందా. మేష్టారికి నిమ్మళించాలని భగవంతుణ్ణి ప్రార్థిసున్నాం మేమంతా—"


తిరునాళ్ళలో దారి తప్పిపోయిన చిన్నపిలలా వదిన దిగాలుగా కనిపిస్తోంది హరిబాబు కళ్ళకి.

బస్సు విజయనగరంకేసి దూసుకుపోతుంటే హరిబాబుకో జీవిత సత్యం దిగ్గున గోచరించింది.

పైకి చేర్చేందుకు ఎందరికో ఉపయోగపడ్డ నిచ్చెన తనకై తానుగా ఎన్నటికీ పైకి చేరుకోలేను.

హరిబాబు కళ్ళలో గిర్రున నీళ్ళు తిరిగేయి.

కన్నీరు చెంపలమీదుగా జాలువాతుతోంది.



మనస్సులో ఒక దృఢమైన నిర్ణయం ప్రాణం పోసుకుంది.


తనిప్పుడు వెతుక్కోవలసింది మీదికి ఎగబ్రాకే మార్గం కోసం కాదు.

పై చదువులుగానీ, మిధ్యాడంబరంగానీ తనకక్కరేదిప్పుడు.

పెదన్నయ్య తమకోసం చేసినదానికి ప్రతిఫలంగా అతని పిల్లల జీవితాలకు తనే రక్షణ కల్పించాలి.

వాళ్ళ బ్రతుకులు బజారుపాలు కాకుండా తను పోరాటం సాగించాలి. అంతే!

బస్సు రివ్వు రివ్వుమని ముందుకి దూసుకుపోతుంటే హరిబాబు నిశ్చలంగా రాతిబొమ్మలా బస్సుతోపాటు ముందుకే దూసుకుపోతున్నాడు. ●



MCA/PDC/62/Tel